BHARATH SAMACHAR DIGITAL

29, జనవరి 2026, గురువారం భారత్ సమాచార్

రాయలసీమ అభివృద్ధికి వైఎస్సార్ సీపీ నేతల సమావేశం



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు నంద్యాల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి స్వగృహంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం, సాగు, త్రాగునీటి ప్రాజెక్టుల పై చర్చ జరిగింది. మాజీ ఎమ్మెల్యే బనగానపల్లె కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రజలకు సకలంగా న్యాయం చేయాలని, రైతుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోరాటం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

© 2026 Bharath Samachar